# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.09-02-2022 బుధవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 07-02-2022. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/154- ది.10-01-2022న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/155- విజయవాడ నగర పాలక సంస్థకు చెందిన బియ్యపుకొట్ల బజార్ కమర్షియల్ కాంప్లెక్స్ నందు ఖాళీగా గల షాపు నెం.1,2(SC), 3, 4 & 5 లను టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా లీజుకు కేటాయించుటకు గాను టెండర్ పిలవడమైనది.

సదరు టెండరు నోటీసును అనుసరించి బియ్యపుకొట్ల బజార్ కమర్షియల్ కాంప్లెక్స్ షాప్ నెం. 1,2(SC),5 నకు ఇద్దరు చొప్పున టెండర్లు ధాఖలు చేసినారు. షాపు నెం.3, 4 లకు సింగిల్ టెండర్లు దాఖలు చేసియున్నారు. సదరు షాపులకు దాఖలు చేసిన టెండర్ వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలియజేయడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. DD No. Bank Name & Date | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 1 | గుంజ వెంకటరావు | 1,47,852/- | 1,49,500/- | 1,51,000/- | 36,970/- 011082 HDFC Bank 16-02-21 revalidate on 04-01-2022 | 4,107/- | హెచ్చు టెండరుదారుడు |
| 2 | | గోగుల అజయ్ కుమార్ | 1,47,852/- | 1,48,500/- | 1,50,500/- | 36,970/- 947423 BOB, 16-02-21 | 4,107/- | - |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 3 | 2 (SC) | పులి సువర్ణ రాజు | 1,47,852/- | 2,11,000/- | 1,82,000/- | 36,970/- 947424 BOB 16-02-21 New DD 947609 BOB on 04-01-2022 | 260/- | హెచ్చు టెండరుదారుడు |
| 4 | | కె.సంధ్య | 1,47,852/- | 2,00,099/- | 1,80,000/- | 36,970/- | 260/- | - |
| 5 | 3 | గొట్టిపర్తి నాగసీత | 1,47,852/- | 1,61,117/- | 1,61,000/- | 36,970/- 076957 of CBI 15-02-21 New DD 153160 CBI on 05-01-2022 | 4,107/- | సింగిల్ టెండరుదారుడు |
| 6 | 4 | వాజా బాలాజి | 1,47,852/- | 1,50,000/- | 1,51,000/- | 36,970/- 555994 KMB 15-02-21 revalidate on 04-01-2022 | 4,107/- | సింగిల్ టెండరుదారుడు |
| 7 | 5 | వాజా త్రిశుల్ | 1,47,852/- | 1,53,000/- | 1,51,500/- | 36,970/- 555993 KMB 15-02-21 revalidate on 04-01-2022 | 4,107/- | హెచ్చు టెండరుదారుడు |
| 8 | | గొట్టిపర్తి శ్రీనివాసరావు | 1,47,852/- | 1,48,000/- | 1,52,000/- | 36,970/- 947425 16-02-21 of BOB | 4,107/- | |

కావున, బియ్యపుకొట్ల బజార్ కమర్షియల్ కాంప్లెక్స్ నందలి షాపు నెం. లు 1నకు గుంజ వెంకటరావు 2(sc)నకు పులి సువర్ణ రాజు, 5 నకు వాజా త్రిశుల్ లు గుడ్ విల్ హెచ్చు మొత్తము ఆఫర్ చేసియున్నందున 3 నకు గొట్టిపర్తి నాగసీత 4 నకు వాజా బాలాజి గార్లు సదరు షాపులకు సింగిల్ టెండర్లను ఆమోదించుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N5-135143/2019 – E.No.814803)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.151, తేది.10-01-2022 నందు వాయిదా వేయడమైనది)***

3/156- విజయవాడ నగరపాలక సంస్థ, నగరము నందలి 130 MLD సామర్థ్యము గల సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్వహణను చేపట్టుట జరుగుచున్నది. ఈ సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ద్వారా మురుగు నీటిని శుద్ధి చేసి సమీప కాలువలోకి విడుదల చేయడం జరుగుతున్నది. ఈ సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నందు లాబరేటరీలను ఏర్పాటు చేసి మురుగు నీటిని పరీక్షలు చేయుట జరుగుతున్నది.

ఇట్టి పరిస్థితులలో రామలింగేశ్వర నగర్ నందలి రెండు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, ఆటోనగర్ నందలి రెండు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నందలి లాబరేటరీ నిర్వహణకు, అనగా దినసరి పరీక్షలు నిర్వహించి, రికార్డులు నిర్వహించుటకు ఒక క్వాలిఫైడ్ కెమిస్ట్ ను ఏర్పాటు చేయవలసి ఉన్నది. నగరపాలక సంస్థ నందు క్వాలిఫైడ్ కెమిస్ట్ లభ్యత లేని కారణంగా రామలింగేశ్వర నగర్, ఆటోనగర్ ల నందు ఉన్న ట్రీట్మెంట్ ప్లాంట్ల నందలి లాబరేటరీల నిర్వహణకు ఒక కెమిస్ట్ ను ఏర్పాటు చేసి నిర్వహించుటకు అగు వ్యయములను ఈ క్రింది విధముగా ఉన్నది.

| | | |
|---|---|---|
| కెమిస్ట్ పని చేయుటకు వార్షిక వ్యయము (12నెలలు x రూ.25,000/- నెలకు) | 3,00,000/- | గవర్నమెంట్ వారి SoR నందు లాబరేటరీ అసిస్టెంట్ కు రోజుకు రూ.670/- లుగా నున్నది అనగా నెలకు రూ.28,140/-లు. (మునిసిపల్ అలవెన్సు కలుపుకొని) |
| జి.ఎస్.టి 18% | 54,000/- | |
| **మొత్తము** | **3,54,000/-** | |

కావున, విజయవాడ నగరపాలక సంస్థ నందలి రామలింగేశ్వర నగర్, ఆటోనగర్ సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నందు ఒక క్వాలిఫైడ్ కెమిస్ట్ ను ఏర్పాటు చేసి ఒక సంవత్సర కాలము లాబరేటరీల నిర్వహణ కొరకు నామినేషన్ టెండరు పద్ధతి ద్వారా ఒక ఏజెన్సీకు అప్పగించుటకు అవసరమగు రూ.3,54,000/-లను నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి ఖర్చుచేయు నిమిత్తము ఆమోదం కొరకు స్థాయి సంఘము ముందు ఉంచడమైనది.

(Rc.E3 – 100352/2022)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.152, తేది.10-01-2022 నందు వాయిదా వేయడమైనది)***

4/157- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 56వ డివిజన్ లో మహంకాళమ్మ రోడ్ 2వ క్రాస్ రోడ్డునకు సి.సి. డ్రైన్ మరియు నటరాజా వీధి నందు సి.సి రోడ్ & డ్రైన్ నిర్మించవలసిందిగా కార్పోరేటర్ గారు కోరియున్నారు.

కావున కార్పోరేటర్ గారు కోరిన ప్రకారము సదరు పనికి అంచనా తయారు చేయగా రూ.23.00 లక్షలు వచ్చియున్నది.

సదరు అంచనా విలువ రూ.23.00 లక్షలు రూపాయలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు మరియు e-procurement ప్లాట్ ఫారం నుండి టెండర్ పిలుచుటకు అనుమతి కోరుచు స్టాండింగ్ కమిటి వారి అమోదమునకు ఉంచడమైనది.

| క్రమ సంఖ్య | డివిజన్ నెం. | పని పేరు | అంచనా విలువ రూ.లక్షలలో |
|---|---|---|---|
| 1 | 56 | 56వ డివిజన్ లో మహంకాళమ్మ రోడ్ 2వ క్రాస్ రోడ్డునకు సి.సి. డ్రైన్ మరియు నటరాజా వీధి నందు సి.సి రోడ్ & డ్రైన్ నిర్మించుట. | 23.00 |
| | | మొత్తము | 23.00 |

పైన తెలిపిన అంచనాలను అమోదము కోరుచు వ్రాసిన ప్రియాంబులును స్టాండింగ్ కమిటి వారి ముందు ఉంచడమైనది.

(Rc.E6-101644/2022)

5/158- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 39వ డివిజన్ (26వ డివిజన్) పరిధిలో గల కుమ్మరి పాలెం జంక్షన్ నందు పెండింగ్ ఫ్లాట్ ఫామ్ లు మెప్మా గ్రాంట్ నిధుల నుండి అంచనా మొత్తం రూ.30,00,000/-లు మంజూరు చేసియున్నారు. సదరు పనిని టెండర్ పద్దతిపై రూ.12,49,000/-లు సదరు గ్రాంట్ నుండి ఖర్చు చేయడమైనది. మిగిలిన మొత్తం నిధులు విడుదల చేయనందున సదరు టెండర్ రద్దు చేయడమైనది. మిగిలిన పనిని పూర్తి చేయడానికి అంచనాలు తయారు చేయవలసినదిగా ఉన్నతాధికారులు ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2021-22 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.24,00,000/-లు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 39వ డివిజన్ (26వ డివిజన్) పరిధి లో గల కుమ్మరి పాలెం జంక్షన్ నందు పెండింగ్ ఫ్లాట్ ఫామ్ పూర్తి చేయడానికి బిల్డింగ్ ఏరియా – 14.50 x 18.40 చ.మీ. | 24.00 |
| | మొత్తము | 24.00 |

అంచనా విలువ రూ.24,00,000/-లు రూపాయలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-121136/2021)

6/159- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్ మెంట్ వారు రాష్ట్రంలోని కార్పోరేటివ్ రంగంలో డెయిరీ కార్యకలాపాలను పునరుద్ధరించడానికి మరియు మహిళా డెయిరీ సహకార సంఘాలు (MDSS)ని ప్రోత్సహించడానికి వ్యూహాత్మక ప్రదేశాలలో మార్కెటింగ్ అవుట్‌లెట్లను ప్రోత్సహించడం ద్వారా GCMMF (అమూల్)తో ఒప్పందం చేసుకుంది. తదనంతరం, అమూల్ అధికారులు 10x10x10 క్యూబిక్ అడుగుల విస్తీర్ణములో కంటైనర్ బూత్‌లు (పార్లర్‌లు) 101 ప్రదేశములలో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనను విజయవాడ నగరపాలక సంస్థకి సమర్పించినారు.

తదనుగుణంగా ఈ క్రింది విషయాలను పరిగణనలోనికి తీసుకొని సదరు ప్రతిపాదనలను పరిశీలించడమైనది.

1. రహదారి మార్జిన్ - గుర్తించబడిన ప్రదేశం మాస్టర్‌ప్లాన్ రహదారి విస్తరణ ప్రాధాన్యత కారిడార్‌పై ప్రభావితమవుతుందా.
2. ప్రైవేట్ ఆస్తి - యాజమాన్యం VMCకి లేదు.
3. ట్రాఫిక్ రద్దీ - అధిక/మధ్యస్థ/తక్కువగా ప్రాధాన్యత ఇవ్వబడింది.
4. ప్రమాదకర స్థానం - ఏదైనా ట్రాన్స్ ఫార్మర్ లేదా ఓపెన్ డ్రెయిన్‌కు దగ్గరగా ఉండకూడదు.

5. ఫుట్ పాత్ - పాదచారులకు ఆటంకం కాకూడదు.
6. మంచి ఫుట్‌ఫాల్ - వాణిజ్య అంశాలకు అవసరం.

ప్రతిపాదిత 101 ప్రదేశములలో, ప్రస్తుతం 45 ప్రదేశములలో అమూల్ అధికారులతో సంయుక్తంగా తనిఖీ చేసి ఖరారు చేయటమైనది. మిగిలిన ప్రదేశములను తదుపరి దశలో పరిశీలించబడును.

ఖరారు చేసిన 45 ప్రదేశముల పూర్తి జాబితా అనుబంధం-Aగా జత చేయడమైనది.

HMC చట్టం 1955లోని సెక్షన్ 148(2) ప్రకారం ఆస్తి మరియు ఆసక్తుల తొలగింపు: స్టాండింగ్ కమిటీ అనుమతితో, మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన స్థిరాస్తుల లీజును మూడేళ్లపాటు మంజూరు చేయవచ్చును. గుర్తించబడిన ప్రదేశాన్ని అద్దె ప్రాతిపదికన అమూల్ కి లీజుకు మంజూరు చేయవచ్చును మరియు అద్దె సంవత్సరానికి మార్కెట్ విలువలో 10%గా నిర్ణయించవచ్చును.

రాష్ట్రంలోని డైరీ పరిశ్రమను పునరుద్ధరించడానికి, గుర్తించబడిన 45 ప్రదేశాలను అద్దె ప్రాతిపదికన అంటే సంవత్సరానికి మార్కెట్ విలువలో 10% లేదా ఎప్పటికప్పుడు ప్రభుత్వం జారీ చేసే సూచనల ప్రకారం 3 సంవత్సరాల కాలానికి అమూల్ కి లీజుకు ఇచ్చుటకు గాను గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదము కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్. సి. జి1-101576/2022)

7/160- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వాంబే కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపులను లీజుపై కేటాయించుటకుగాను టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించి అందు షాపు నెం.11కు హెచ్చు మొత్తము అనగా రూ.2,85,000/-లు గుడ్ విల్ గా ఆఫర్ చేసిన శ్రీ ఐ.శ్రీనివాస రావు గారికి గుడ్ విల్ మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించవలసినదిగా జారీ చేసిన నోటీసులను పురస్కరించుకొని వారు మొత్తము రూ.3,00,000/-లు (గుడ్ విల్ రూ.2,85,000/- + 6 నెలల అద్దె సెక్యూరిటీ డిపాజిట్ రూ.15,000/-) ఆగష్టు-2012 నెలలో చెల్లించినారు. తదుపరి వారికి షాపు కేటాయింపు ఉత్తర్వులు జారీ చేసియుండలేదు.

సదరు షాపు ఖాళీగా ఉన్నందున మరలా టెండరు-కం-ఓపెన్ ఆక్షన్ ప్రక్రియ ద్వారా గుడ్ విల్ హెచ్చు మొత్తము రూ.2,55,000/-లు ఆఫర్ చేసిన శ్రీ కె.సుధీర్ కుమార్ గారి టెండరును ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.475, ది.08-03-2018 ననుసరించి వారికి సదరు షాపును కేటాయించడమైనది.

2012లో టెండరు-కం-ఓపెన్ ఆక్షన్ నిర్వహించినపుడు షాపు నెం.11కు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన శ్రీ ఐ.శ్రీనివాస రావు గారు ది.27-11-2021న గల తన అర్జీ నందు తాను అనారోగ్య కారణముతో బాధపడుచున్నందున గుడ్ విల్ మరియు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన తదుపరి షాపు గురించి వాకబు చేయలేకపోయినాననియూ తదుపరి సదరు షాపును వేరొకరికి కేటాయించినారనియూ తన ఆర్థిక పరిస్థితులు బాగా క్షీణించినందున ఇబ్బందులకు గురి అగుచున్నానని తెలుపుతూ తాను చెల్లించిన రూ.3,00,000/-లు వాపసు ఇప్పించవలసినదిగా కోరినారు.

అందుపై, శ్రీ ఐ.శ్రీనివాసరావు గారు తాను చెల్లించిన గుడ్ విల్ మరియు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తము రూ.3,00,000/-లు వాపసు చేయు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

(Rc.N3-126815/2012)

8/161- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-01-2022 నుండి ది.31-01-2022వ తేదీతో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 09-02-2022**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.09-02-2021 బుధవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.09-02-2022 బుధవారం సాయంత్రం గం.4.00 లకు జరిగిన**

**స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/154 | ధృవీకరించడమైనది. |
| 2/155 | తిరస్కరించడమైనది. |
| 3/156 | నామినేషన్ పద్ధతిలో చేయుటకు ఆమోదించడమైనది. |
| 4/157 | ఆమోదించడమైనది. |
| 5/158 | అంచనా మొత్తము మెప్మా నుండి విడుదల అయిన రూ.30.00 లక్షలలో ఖర్చు చేయగా, మిగిలిన రూ.17,51,000/-ల నుండి భరించుటకు మరియు మిగిలిన మొత్తము రూ.6.49 లక్షలు జనరల్ ఫండ్ నుండి మంజూరు చేయుటకు ఆమోదించడమైనది. |
| 6/159 | ఆమోదించడమైనది. |
| 7/160 | రిఫండ్ కోరిన మొత్తములో 5% తగ్గించి చెల్లించుటకు ఆమోదించడమైనది. |
| 8/161 | రికార్డు చేయడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా లోని 8/161 వ అంశమునకు అనుబంధము:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-1-2022 నుండి 31-1-2022 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 1-1-2022 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-1-2022 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 2,02,65,952 | **16,38,55,035** | 18,41,20,987 | **15,51,55,215** | 2,89,65,772 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 5,33,70,593 | 0 | 5,33,70,593 | 0 | 5,33,70,593 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 2,03,86,962 | 6,41,66,304 | 8,45,53,266 | 0 | 8,45,53,266 |
| 3 | అమృత్ పధకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 189,05,66,264 | 0 | 189,05,66,264 | 0 | 189,05,66,264 |
| 4 a | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (Performance Grant - ట్రెజరీ ) | 13,25,63,038 | 0 | 13,25,63,038 | 0 | 13,25,63,038 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 124,00,00,000 | 0 | 124,00,00,000 | 20,95,684 | 123,79,04,316 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,28,118 | 0 | 4,28,118 | 0 | 4,28,118 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,26,768 | 0 | 4,26,768 | 0 | 4,26,768 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 30,72,180 | 0 | 30,72,180 | 0 | 30,72,180 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 16,37,489 | 0 | 16,37,489 | 5,82,062 | 10,55,427 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,03,24,133 | 0 | 1,03,24,133 | 0 | 1,03,24,133 |
| 6 | రే (RAY) | 1,09,40,324 | 0 | 1,09,40,324 | 0 | 1,09,40,324 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant) | 16,927 | 0 | 16,927 | 0 | 16,927 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 51,09,049 | 0 | 51,09,049 | 0 | 51,09,049 |
| 10 | లబ్ధిదారుల వాటా (జె .ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 28,72,020 | 0 | 28,72,020 | 0 | 28,72,020 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-1-2022 నుండి 31-1-2022 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 1-1-2022 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-1-2022 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,20,649 | 0 | 2,20,649 | 0 | 2,20,649 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 10,40,670 | 0 | 10,40,670 | 0 | 10,40,670 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 35,43,297 | 0 | 35,43,297 | 0 | 35,43,297 |
| 19 | హడ్కో సి యస్ ఆర్ ఫండ్స్ (HUDCO CSR) | 5,82,177 | 0 | 5,82,177 | 0 | 5,82,177 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్చాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | కాలుష్య నియంత్రణ మండలి (PCB) | 1,39,77,731 | 0 | 1,39,77,731 | 0 | 1,39,77,731 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 12512040 | 0 | 1,25,12,040 | 18,55,978 | 1,06,56,062 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 0 | 4,28,00,000 | 4,28,00,000 | 0 | 4,28,00,000 |

| 1-1-2022 నుండి 31-1-2022 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | (3) |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 6,12,37,703 |
| 2 | ఇతర పన్నులు | 3,73,93,346 |
| 3 | వృత్తి పన్ను | 1,56,68,518 |
| 4 | ఇతరములు | 11,37,21,772 |
| | మొత్తం | 22,80,21,339 |
| | ఖర్చులు | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 7,79,60,277 |
| 2 | ఎస్ సి ఎస్ పి బిల్లుల చెల్లింపులు | 17,81,960 |
| 3 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 16,36,144 |
| 4 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,35,200 |
| 5 | జీత భత్యములు | 88,21,997 |
| 6 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 18,95,887 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 15,74,802 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 10,00,290 |
| 9 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సి" బిల్లులు | 24,80,901 |
| 10 | పి. అర్.ఓ. సెక్షన్ "సి" బిల్లులు | 72,574 |
| 11 | సెక్రటరి సెల్ "సి" బిల్లులు | 15,419 |
| 12 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ "సి" బిల్లులు | 3,78,808 |
| 13 | ఇంజనీరింగ్ సెక్షన్ "సి" బిల్లులు | 15,11,289 |
| 14 | వెహికల్ డిపో "సి" బిల్లులు | 56,81,759 |
| 15 | వాయిస్ సెక్షన్ "సి" బిల్లులు | 6,27,848 |
| 16 | హార్టికల్చర్ సెక్షన్ "సి" బిల్లులు | 13,95,341 |
| 17 | హెల్త్ సెక్షన్ "సి" బిల్లులు | 29,36,238 |
| 18 | అక్కౌంట్స్ సెక్షన్ "సి" బిల్లులు | 9,870 |
| 19 | ఎస్టేట్ సెక్షన్ "సి" బిల్లులు | 7,97,750 |
| 20 | లీగల్ సెల్ సెక్షన్ "సి" బిల్లులు | 1,45,627 |
| 21 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 18,93,027 |
| 22 | టెలిఫోన్ బిల్లులు | 19,04,820 |
| 23 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,38,27,542 |
| 24 | ఎలిమెంటరి / సెకండరి స్కూల్స్ లో పనిచేయు పార్ట్ టైం వర్కర్స్ వేతనములు | 4,56,453 |
| 25 | ఎక్స్ గ్రేషియా చెల్లింపు | 2,00,000 |
| 26 | టెండర్ నోటిఫికేషన్ / ప్రకటనల ఛార్జీలు | 79,85,431 |
| 27 | వెహికల్ స్పేర్ పార్ట్స్ & మరమ్మత్తులు | 56,94,961 |
| 28 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 1,20,33,000 |
| | మొత్తం | 15,51,55,215 |

సం./- ఏలూరి అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

07/02/22
M3